క్లుప్తంగా

గండి నిత్యాన్నదానానికి విరాళాలు



విరాళం అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి కుటుంబీకులు

చక్రాయపేట : గండి వీరాంజనేయస్వామి సన్నిధిలో జరిగే శాశ్వత నిత్యాన్నదానానికి శనివారం రూ.50 వేలు విరాళాలు వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. పులివెందుల పట్టణానికి చెందిన ఎడుగూరి శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి స్వర్ణలతలు నిత్యాన్న దానానికి రూ.25116లు ఇవ్వగా, అలాగే గండికి వచ్చిన భక్తులు ఇచ్చిన మొత్తం మరో రూ.25వేల వరకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో చైర్మన్ కావలి కృష్ణతేజ పాల్గొన్నారు.

రామకోటి రాస్తే కోరికలు తీరుతాయి

చక్రాయపేట : రామకోటి రాస్తున్న భక్తుల కోరికలను ఆ శ్రీరామచంద్రుడు ఖచ్చితంగా తీరుస్తాడని దశరథమహారాజు ఆలయ ధర్మకర్త రామసుబ్బయ్య తెలిపారు. మండలంలోని నాగలగుట్టపల్లె వద్ద నున్న దశరథ మహారాజు ఆలయం వద్ద శనివారం రామకోటి రచించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు వచ్చి కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో రామకోటి రాయడం ప్రారంభించారు. కార్యక్రమంలో దశరథ మహారాజు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నవితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

నేడు 9వ వార్డ్‌లో ఎన్నికల ప్రచారం

జమ్మలమడుగు రూరల్ : కన్నెలూర్‌లోని 9వ వార్డ్‌లో ఆదివారం ఉదయం 6 గంటలకు ఎన్నికల ప్రచారంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పొరెడ్డి మహేశ్వరరెడ్డి శనివారం తెలిపారు. కోతి సమాధి వద్దనుంచి ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆయన తెలిపారు. వైఎస్సార్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

దీనబంధు చారిటబుల్ ట్రస్ట్‌కు విరాళం



ట్రస్ట్‌కు విరాళం అందజేస్తున్న కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

వేంపల్లె : దీనబంధు చారిటబుల్ ట్రస్టుకు వేంపల్లె చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణిరెడ్డి విరాళం అందజేశారు. శనివారం ఆ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జనార్ధన్ రెడ్డికి రూ.14,500లు నగదును విరాళంగా అందించారు. అనంతరం విరాళం అందించిన చక్రపాణిరెడ్డికి, విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

రన్ ఫర్ జీసస్ ర్యాలీ



స్కూటర్ ర్యాలీలో పాల్గొన్న సీఎస్ఐ యూత్

కమలాపురం : పట్టణంలోని సీఎస్ఐ చర్చీ యూత్ రన్ ఫర్ యూత్ ర్యాలీ నిర్వహించారు. ఈస్టర్‌ను పురస్కరించుకుని శనివారం చర్చీ ఫాస్టర్ భరత్ హెరాల్డ్ ఆధ్వర్యంలో చర్చీ యూత్ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక చర్చీ నుంచి గ్రామ చావడి వరకు తిరిగి అక్కడి నుంచి చర్చీ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఫాస్టర్ మాట్లాడుతూ ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని రన్ ఫర్ జీసస్ అనే ర్యాలీ చేపట్టామన్నారు. గుడ్ ఫ్రైడే నాడు జీసస్‌ను శిలువ వేస్తే మూడో రోజు అంటే ఈస్టర్ రోజు జీసస్ తిరిగి లేచి వస్తాడని, ఈ శుభ సందర్భంగా ర్యాలీ నిర్వహించామన్నారు. సంఘ పెద్దలు, సభ్యులు, యూత్ పాల్గొన్నారు.

వలంటీర్ పదవికి రాజీనామా



వలంటీర్ పదవికి రాజీనామా చేసిన నాగసరోజ

వేంపల్లె : స్థానిక 6వ సచివాలయం పరిధిలో వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న కావలి నాగసరోజ తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం ఎంపీడీఓ దివిజ సంపతి తన రాజీనామాను ఆమోదించారన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల కోసం స్టార్ క్యాంపెనర్‌గా ఉండి ప్రజలకు, మన ప్రాంతానికి చేసిన అభివృద్ధి గురించి వివరించాలనే ఉద్దేశంతో తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. సీఎం వైఎస్ జగన్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడానికి వెళ్తున్నట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో మొట్టమొదట వలంటీర్ నాగసరోజ ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి



ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : రాష్ట్రంలో తిరిగి సంక్షేమ పాలన సాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులు రెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని మూలవంక, ఏఎల్ కాలనీ, బయనపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించగా, కమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలో కమ్మవారిపల్లి, కమ్మవారిపల్లి దళితవాడ, మిట్టమీదపల్లి, తురకపల్లి గ్రామాల్లో పి.నరేన్ రామానుజులురెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేసిన దాఖలాలు లేవన్నారు. వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబుకు మించిన నాయకుడులేరని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తిరిగి సంక్షేమ పాలన, అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళ యాదవ్, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, మండల నాయకులు కమలకురి శ్రీనివాసుల రెడ్డి, రామాంజనేయులు, సుబ్బిరెడ్డి, సర్పంచులు బాబయ్య, వర్దిరెడ్డి సురేంద్రరెడ్డి, ఎంపీటీసీలు నారే నాగరాజు, వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి రమణారెడ్డి, నీలకంఠారెడ్డి, అప్పు నాయక్, సేవాదల్ అధ్యక్షుడు సిద్దు, మండల యూత్ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి



ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్‌రెడ్డిలు అన్నారు. శనివారం వారు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ చిన్నప్పలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా రంగనాథస్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పార్నపల్లిరోడ్డు, రాజీవ్‌నగర్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నారు. వాల్మీకి సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి, జేసీఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు లక్ష్మిభార్గవి, రంగనాయకులు, పద్మనాభరెడ్డి, వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నంద్యాల హేమాద్రిరెడ్డి, శ్రీరాములు, హరి, నాగరాజు, సంపత్, దూదేకుల సంఘ అధ్యక్షులు ఫకృద్దీన్, యూత్ నాయకుడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానవత మాసాంతర సమావేశం

వేంపల్లె : వివిధ రకాల సేవలు అందిస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం మాసాంతర సమావేశం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు చల్లా బాలాజీ తెలిపారు. స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఉదయం 8.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మానవత భవిష్యత్తు కార్యాచరణ గురించి, సేవలు విస్తృతం చేసేందుకు సన్నాహాలు, సూచనలపై సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి సమాజంలోని అభాగ్యులకు సేవలందించే దిశగా అడుగులు వేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

గడ్డికి నీళ్లు పారపెట్టే విషయంపై ఘర్షణ

కొండాపురం : మండలంలోని గండ్లురు పునరావాస కేంద్రంలో వెల్లాల పద్మనాభంరెడ్డి, కల్లూరు కుళ్లాయిరెడ్డి ఇరువురికి ఒకే చోటగడ్డి కయ్యలు ఉన్నాయి. శనివారం గడ్డి కయ్యలకు నీళ్లు పారపెట్టే విషయంపై ఇరువురు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనపై ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యోగీంద్ర తెలిపారు.

నేడు మహాజన సభ సమావేశం

కడప కల్చరల్ : మహాజన సభసమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు కడప జిల్లా ఎన్జీవోల సహకార గృహ నిర్మాణ సంఘం పాలక వర్గం ప్రతినిధి తెలిపారు. సహకార సంఘాల చట్టం ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి సభ నిర్వహించాల్సి ఉందన్నారు. కడప నగర పరిధిలోని ఆర్టీసీ వర్క్‌షాప్ వద్దగల శాటిలైట్ సిటీలో ఈ సమావేశం ఉంటుందన్నారు. ఇందులో గత సంవత్సరం సెప్టెంబరు 1 నుంచి ఈ సంవత్సరం ఫిబ్రవరి 29 వరకు జమా ఖర్చుల గురించి ఆమోదించడం, ఇతర విషయాలను చర్చిస్తామని తెలిపారు.

బకాయిలను చెల్లించాలి

కడప ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తామన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఆపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి సత్యానారాయణ డిమాండ్ చేశారు. శనివారం కడపలోని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య అధ్యక్షతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు వసతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మీకు లబ్ధి చేకూరితేనే జగనన్నకు ఓటేయండి



కమలాపురం 5వ వార్డులో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

కమలాపురం : వైఎస్సార్ సీపీ పాలనలో మీ కుటుంబానికి లబ్ధి చేకూరితేనే జగనన్నకు ఓటేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. శనివారం కమలాపురం పట్టణంలోని 4, 5వ కౌన్సిల్ వార్డుల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఆమె రాకను పురస్కరించుకుని మహిళలు హారతులు పడుతూ స్వాగతం పలికారు. ఆమె ప్రతి ఇంటి తలుపు తట్టి ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో జగనన్న పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరించారు. మీ కుటుంబానికి వైఎస్సార్ సీపీ పాలనలో మేలు జరిగితేనే జగనన్నకు ఓటు వేయాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిందన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్నకు ఓటేసి మరో సారి సీఎంగా గెలుపించు కోవాలని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, దేవదానం, నిఖిల్‌రెడ్డి, గురు దీపిక, జెట్టి నగేష్, ఎస్సీ పుల్లారెడ్డి, గంగాధర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఇస్మాయిల్, సాదిక్, శ్రీనివాసరెడ్డి, ఇర్ఫాన్, మస్తానయ్య, కొండారెడ్డి, గఫార్, సతీష్ రెడ్డి, రాజారెడ్డి, సత్యంరెడ్డి, షావలి, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎంపీ ఎన్నికల ప్రచారం

లింగాల : మండలంలోని అంబకపల్లె గ్రామం నుంచి ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రతీ సార్వత్రిక ఎన్నికల్లో లింగాల మండలంలో ఎన్నికల ప్రచారం సాగించే ముందు అంబకపల్లె ఆవులస్వామికి పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం ఆనవాయతీగా సాగుతోంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాం నుంచి అంబకపల్లె గ్రామం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. అదే విధంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అంబకపల్లె ఆవులస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండలంలోని ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడతారని మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి, మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఏప్రిల్ 1 నుంచి పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

కమలాపురం : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి పాలిసెట్‌కు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ క్లాస్ పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులన్నారు. అర్హులైన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు తెలుగు/ఇంగ్లీష్ మీడియంలో మెటీరియల్ కూడా ఉచితంగా అందిస్తామన్నారు. పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు నేరుగా తమ కళాశాలలోనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు ఏప్రిల్ 5 చివరి తేదీ అన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఓసీ, బీసీ విద్యార్థులు రూ.400, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.100 ఫీజు ప్రభుత్వానికి చలానా చెల్లించాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 85002 64423, 96525 85258 నెంబర్లకు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలి

కడప ఎడ్యుకేషన్ : ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభంకానున్న పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు మెరుగైన వసతులను కల్పించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి కోరారు. ఈ విషయమై శనివారం డీఈఓ మర్రెడ్డి అనురాధను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులకు చల్లని మంచినీటితోపాటు ఫ్యాన్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మహిళా ఉపాధ్యాయులకు సరిపడా మరుగుదొడ్లు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలన్నారు. 58 సంవత్సరాల పైబడిన ఉపాధ్యాయులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్‌బాష, శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ గురయ్య, జిల్లా కార్యదర్శులు నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, రామసుధాకర్, మస్తాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐడీపీఎస్‌లో చిత్ర లేఖన పోటీలు

చాపాడు: ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం చిత్ర లేఖన పోటీలు నిర్వహించనున్నట్లు చైర్మన్ వి.జయచంద్రారెడ్డి తెలిపారు. పాఠశాలలో జరిగే ఈ పోటీల్లో నగదుతో పాటు బహుమతులు కూడా అందజేస్తామని తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో 1, 2, 3 తరగతులు విద్యార్థులకు రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.1500, జూనియర్స్ విభాగంలో 4, 5, 6 తరగతుల విద్యార్థులకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.1500, సీనియర్స్ విభాగంలో 7, 8, 9 తరగతుల విద్యార్థులకు రూ.7 వేలు, రూ.5 వేలు, రూ.3 వేలు చొప్పున నగదు అందజేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 8500857111, 8500856111 నంబర్లలో సంప్రదించాలని చైర్మన్ కోరారు.

ఘనంగా గంగమ్మ జాతర

కడప కల్చరల్ : కడప నగరం పాలెంపల్లె గ్రామంలోని రూకవారి పల్లెలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం జాతరను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పాలెంపల్లి జయభారత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

కడప వైఎస్ఆర్ సర్కిల్ : ముస్లిం మైనారిటీలకు ఎన్నికల మేనిఫెస్టోలో ఆచరణీయమైన వాటిని మాత్రమే చేర్చాలని ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు కెసీ బాదుల్లా పేర్కొన్నారు. శనివారం నగరంలోని హోచిమిన్ భవన్‌లో ఎన్నికల మేనిఫెస్టోలో ముస్లిం మైనార్టీలకు సంబంధించిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు సబ్ ప్లాన్ రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అమలు అయ్యేటట్లు చూడాలన్నారు. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. ఇన్సాఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. గౌస్ పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

కడప కోటిరెడ్డి సర్కిల్ / కడప ఎడ్యుకేషన్ : పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని మాజీ శాసన మండలి ఉపాధ్యక్షుడు ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం కడప నగర శివార్లలోని ఫాతిమా మెడికల్ కళాశాలలో కళాశాల చైర్మన్ ఏక్యూ జవ్వాద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ఈ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సల్మాన్ ముర్తజా, కళాశాల వైద్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రారంభమైన శ్రీ చౌడేశ్వరీదేవి ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరీదేవి అమ్మవారు

వల్లూరు : మండలంలోని వెంకటాపురం వీవర్స్‌కాలనీలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆలయంలో తెల్లవారు జామున ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం గ్రామంలో చల్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సరిహద్దుల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు కాయ కర్పూరాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాయంత్రం బిందె సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు గ్రామంలోని గంగమ్మ ఆలయం వద్దకు మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవంగా వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం గంగకు పూజలు నిర్వహించి బిందెలతో నీటిని తీసుకుని చౌడేశ్వరీ మాత ఆలయానికి చేరుకున్నారు. జ్యోతులను మొక్కుబడుల రూపంలో సమర్పించడానికి సిద్ధమైన భక్తులు అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి ఆ జలంతో జ్యోతుల తయారీని ప్రారంభించారు.

చంద్రబాబు పాలన అంతా మోసమే



మహిళలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన అంతా మోసమేనని చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కుమార్ల కాల్వలో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్‌రెడ్డితో కలసి ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిన లబ్ధిని వివరించారు. మళ్లీ జగనన్నను, అవినాష్‌రెడ్డిని గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు, మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు రుణమాఫీ అనిచెప్పి ఓట్లు వేయించుకుని నిలువునా మోసం చేశాడన్నారు. అలాగే డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు కూడా బ్యాంక్‌లలోని బంగారు విడిపిస్తా ఎవ్వరూ డబ్బు కట్టొద్దని చెప్పి మోసం చేశాడన్నారు. ఇప్పుడు కొత్త పథకాలను ఇస్తానని చెప్పి మాయమాటలు చెపుతూ మీ ముందుకు వస్తున్నాడన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే అది బురదలో పోసిన పన్నీరేనన్నారు. మళ్లీ జగనన్నను ముఖ్య మంత్రిగా చేసుకుంటే మరింత లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ ,సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ వీరశేఖరరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు మౌలా, పార్టీ నేతలు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి



వెల్లటూరులో కవాతు నిర్వహిస్తున్న సీఐ నాగరాజు, కేంద్ర బలగాలు



సాయుధబలగాలతో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పెండ్లిమర్రి : త్వరలో జరగన్ను సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కడప రూరల్ సీఐ నాగరాజు తెలిపారు. శనివారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన కొండూరు, ఉలవలపల్లె, వెల్లటూరు గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామన్నారు. ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నిలు జరిగేలా చుస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ సునీల్‌కుమార్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

కొండాపురం : ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ వేణుగోపాల్ తెలిపారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని లావనూరు, పొట్టిపాడు, వెంకయ్యకాలువ గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి ప్రజలకు ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలలో ఉన్న భయాందోళనను పోగొట్టి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఎన్నికలకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాక్షన్ జోన్ సీఐ నారాయణయాదవ్, కొండాపురం ఎస్ఐ యోగీంద్ర, కేంద్ర సాయుధబలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నగర కమిటీల నియామకం

కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కడప నగర ఎస్సీ విభాగం, డాక్టర్ల విభాగం, యువజన విభాగం, విద్యార్థి విభాగ కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వివరాలిలా ఉన్నాయి.

- వైఎస్సార్‌సీపీ నగర యువజన విభాగం అధ్యక్షుడిగా దేవిరెడ్డి ఆదిత్య, ఉపాధ్యక్షులుగా ఎం. సుధీర్, ఎస్. సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శులుగా ఎస్. మైను, వై. రవి, పి. సద్దాం, జి. పోతన్, బి. చిన్న ఓబయ్య, ఎం.మురళీక్రిష్ణలతోపాటు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు కలిపి మొత్తం 33 మందితో కమిటీ నియమించారు.
- నగర ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా కంచుపాటి బాబు, ఉపాధ్యక్షులుగా జె. వెంకట రమణయ్య, జి. రాజా రత్నం, ప్రధాన కార్యదర్శులుగా ఎం. రవిశంకర్, బి. ప్రేమ్ కుమార్, డి. సాయి క్రిష్ణ, ఎస్. నరసింహ సాయి, టి. అజయ్, వి. రామాంజనేయులు తోపాటు కార్యదర్శులు, జాయింట్ సెక్రటరీలను కలిపి మొత్తం 33 మందితో కమిటీ నియమించారు.
- నగర డాక్టర్ల విభాగం అధ్యక్షుడిగా డా. పి. సతీష్ కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డా. ఎంవీ పవన్ కుమార్ రెడ్డి, డా. అరుణ జ్యోతి, ప్రధాన కార్యదర్శులుగా సుమన్, ఎస్. జాబీర్, వెంకట నారాయణ, ఎం. మురళీ క్రిష్ణ, ఆర్ నాగసురేంద్ర, ఎస్. శివశంకర్‌లతో పాటు సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలను నియమించారు.
- విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడిగా బి. సందీప్ కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వై. శ్రీకాంత్‌రెడ్డి, ఎం. మన్‌మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఏ. విష్ణురెడ్డి, ఎం. శశికుమార్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, బి. గుణశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఏ. సాయిరెడ్డిలతోపాటు సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలను నియమించారు.

సైన్స్‌తోనే దేశాభివృద్ధి

వైవీయూ వీసీ ఆచార్య సుధాకర్



ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్

కడప ఎడ్యుకేషన్ : సైన్సుతోనే దేశం అభివృద్ధి చెందుతుందని, ఇందుకు సైన్సు ఎగ్జిబిట్స్ ఎంతగానో ఉపకరిస్తాయని యోగివేమన విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ ఆచార్య చింతా సుధాకర్, జిల్లా సైన్సు అధికారి మహేశ్వరరెడ్డి అన్నారు. శనివారం కడప వివేకానందనగర్‌లోని శ్రీసాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ మైథిలి, డైరెక్టర్ భూపతిల ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై సైన్సు అండ్ ఆర్ట్ ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ నేటి సాంకేతికతను ప్రతి విద్యార్థి అందుకుని సైన్సు పరంగా అభివృద్ధి చెంది దేశానికి సేవలందించాలన్నారు. వైవీయూ అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటరమణ, ఏపీ డిజిటల్ ఇన్‌చార్జు రెహమాన్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్‌ను వారు పరిశీలించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.